642) గుజ్జరి

ప॥ వెనుబల మైనను గానగ వేరీ విఘ్న డొకడే కాక।
అనుమానములన్నియు నుడిగితివి అలసితి నిక నేను॥

చ॥ పట్టినచలము మానదు ప్రకృతి స్వతంత్రమున।
పెట్టెడ మాయలనే కమ్మర పెట్టదు వివేకము।
పుట్టితి నిన్నాళ్ళాయను పొదలితి బుద్ధెరిగి।
దిట్టవై అదికాదని తోసేటిదీమనమూ లేదు॥

చ॥ తగిలెడిఅనుబంధము మానదు తలపును నొకవంక।
తెగనియ్యదు కర్మములేమిటని తెగించు బుణ్యము।
నగుచునేముదిమికి లోనైతి నానాటికి నేను।
మగటిమి నే దాని నణచను మరిగెడిదేకాని॥

చ॥ చేసిన అలవాటు మానడు జీవుడు తనగుణము।
వేసరదు అనుభవించుటకు వేసరు ముక్తికిని।
దాసునిగా శ్రీవేంకటేశుడు దయజూచెను నను నీవేళ।
మోసములన్నియును చేరెను మునుపు వెనక యేదో॥